# ఆకాశమే హద్దుగా మహిళలు ఎదగాలి

- మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పుట్ట శైలజ
- ఊరూరా ఘనంగా మహిళా దినోత్సవం
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

జూలపల్లిలో

మంథని/ మంథని రూరల్, మార్చి 8 : ప్రతి మహిళా ఆకాశమే హద్దుగా ఎదగాలని మంథని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పుట్ట శైలజ సూచించారు. శనివారం మంథని పట్టణంలోని రాజాగృహలో మహిళా దినోత్సవం సందర్భంగా తోటి మహిళలో కలిసి మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. ప్రతి మహిళా ఏవిధంగా ముందుకు వెళ్తే.. అభివృద్ధిని సాధిస్తామో అనే విషయాలపై చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, మహిళలు అంటే వంటింటిల్లో ఉండే వాళ్లు కాదని, తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్న విషయాన్ని గుర్తించాలన్నారు. రాజకీయంగా, వ్యాపారం, ఉపాధ్యాయవృత్తిలో ప్రతి దాంట్లో ఆడవాళ్లు తమ సత్తాను చాటుతున్న విషయాన్ని ప్రతి మహిళా గుర్తించి, వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అదే విధంగా మంథనిలో ఎంపీడీవో శశికళ, ఏంఈవో దాసరి లక్ష్మి, ఏపీఎం పద్మ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. అదే విధంగా గోదావరి అర్బన్ బ్యాంకులో, రేనె దవాఖానలో, మండలంలోని ఖానాపూర్‌తో పాటు పలు గ్రామాల్లో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు.

**మహిళ శక్తి మహత్తరమైనది**

జూలపల్లి, మార్చి 8 : మహిళా శక్తి మహత్తరమైనదని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ అన్నారు. పెద్దాపూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు సంకెండ్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో 'ప్రపంచ మహిళా దినోత్సవం' నిర్వహించారు. యువతులు, మహిళలకు రన్నింగ్, సూది, చెంచా, స్కిప్పింగ్, తదితర క్రీడా పోటీలు ఏర్పాటు చేసి, బహుమతులు అందజేశారు. అనంతరం వృద్ధులు, మహిళలను శాలువాతో సన్మానించారు. మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి, పార్టీ మాజీ మండలాధ్యక్షుడు కొండపెల్లి కృష్ణమూర్తి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ తొగరు శ్రీనివాస్, నాయకులు గజ్జెల సతీశ్, గుర్రం స్వామి, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి, మార్చి 8 : ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్, లాయర్, ఇంజినీర్, ఉపాధ్యాయులు, సాఫ్ట్‌వేర్, ఆర్మీ, నేవీ, వ్యాపార, రాజకీయ రంగాల్లో తమదైన శైలిలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి కే స్వప్నరాణి అన్నారు. శనివారం పట్టణంలోని గాయత్రీ డిగ్రీ పీజీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. మహిళలను సన్మానించారు. గాయత్రీ విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపాల్ రవీందర్ పాల్గొన్నారు.

**ట్రినిటీ డిగ్రీ పీజీ కాలేజీలో..**

పెద్దపల్లి పట్టణంలోని ట్రినిటీ డిగ్రీ, పీజీ కాలేజీలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పెద్దపల్లి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్, ట్రినిటీ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్ డైరెక్టర్ డాక్టర్ మమతా రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నీతా రెడ్డీ, వైస్ ప్రిన్సిపాల్ రామ్ చందర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

అంతర్గాం, మార్చి 8: మండలంలోని లింగాపూర్ పంచాయతీ కార్యాలయంలో సామాజిక సేవకులు నిమ్మరాజుల రవి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. సమాజ సేవలో తమవంతు పాత్ర పోషిస్తున్న ఉత్తమ మహిళలు, పంచాయతీ కార్యదర్శి, స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్, ఆశ వర్కర్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్, వివో సంఘాల అధ్యక్షులు, గంగపుత్ర మహిళా మత్స్యకార సహకార సొసైటీ సభ్యులు, పంచాయతీ సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో మంజుల, గంగారపు వనజ, శ్యామకుమారి, రమాదేవి, ఇరికిల్ల పద్మ, పల్లికొండ కళ్యాణి, జాడి జ్యోతి, పల్లికొండ రాజమ్మ, నిట్టూరి బూదమ్మ, ఇరికిల్ల గట్టమ్మ పాల్గొన్నారు.

కోల్‌సిటీ, మార్చి 8 : ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. 11వ డివిజన్ సంజయ్‌నగర్‌లో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు లత, మధునమ్మ, బూధమ్మ, శంకరమ్మను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నాయకులు తీట్ల రమేశ్ బాబు, సురేశ్, మహిళలు గడ్డం లక్ష్మి, చంద్రగిరి లత, గడ్డం బుచ్చమ్మ, లంక లచ్చమ్మ, దూడపాక అమృతమ్మ, మల్లక్క, గంగారపు కవిత, గడ్డం దీప్తి, మానస, బస్తీ పెద్దలు రాయమల్లు, సమ్మయ్య, అంకూస్, ఫౌండేషన్ సభ్యులు లంక నరేశ్, రమేశ్, సుకుమార్, మనోహర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

రామగిరి మార్చి 8 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సింగరేణి సంస్థ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సతీమణి విజయలక్ష్మీవెంకటేశ్వర్లు అన్నారు. రామగుండం-3 ఏరియాలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక కమ్యూనిటీ హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బీ సుదర్శనం, డిప్యూటీ పర్సనల్ మేనేజర్లు గుర్రం శ్రీహరి, వీ సునీల్ ప్రసాద్, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ పీ రాజేశం, సంక్షేమాధికారి ప్రీతి, సేవా కార్యదర్శి కే మల్లేశ్వరి, సంయుక్త కార్యదర్శి ఆర్ ఉమాదేవి, సేవా కోఆర్డినేటర్ కే సుధాకర్, మహిళా ఉద్యోగులు, సేవా సభ్యులు, లేడీస్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రామగిరి మార్చి 8 : ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) ఆధ్వర్యంలో సెంటనరీకాలనీలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవోడబ్ల్యూ నాయకురాలు పంజాల లక్ష్మి, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి ఆకుల వెంకన్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు తారమ్మ, జే పద్మ, కోమల, భాగ్య, రాజేశ్వరి, రేణుక, రాణి పాల్గొన్నారు.

యైటింక్లయిన్ కాలనీ, మార్చి 8: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆర్జీ-2 సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించారు. మహిళలకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఈ నెల 12న సీఈఆర్ క్లబ్‌లో జరిగే వేడుకల్లో బహుమతులు అందజేయనున్నట్లు డీజీఎం అనిల్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ సూపర్‌వైజర్ నరేందర్ రెడ్డి, సేవా కో-ఆర్డినేటర్ దేవారెడ్డి పాల్గొన్నారు.



ధర్మారంలో

జ్యోతినగర్, మార్చి 8 : ఎన్టీపీసీ యాజమాన్యం స్థానిక ఈడీసీ మిలినీయం హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఎన్టీపీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ చందన్‌కుమార్ సమంత ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అర్చన జామ్వాల్ మహిళలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించిన అనంతరం ఎన్టీపీసీ ఈడీ మహిళా ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. ఎన్టీపీసీ, తెలంగాణ ప్రాజెక్ట్ ఆపరేషన్ అండ్ మెయింటెన్సీ జీఎంలు ఏకే త్రిపాఠి, ఏఆర్ డ్యాష్, ఉన్నతాధికారులు ఉన్నారు.

**పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో..**

ప్రగతిశీల మహిళా సంఘం(పీవోడబ్ల్యూ) ఆధ్వర్యంలో ఎన్టీపీసీలో సభ జరిగింది. ఈ సభకు జిల్లా నాయకురాలు ఎస్ ఓదెమ్మ, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు చిలుకశంకర్ హాజరై మహిళలపై జరుగుతున్న హింసను అణిచివేతను ఆరికట్టాలని మాట్లాడారు. పీవోడబ్ల్యూ నాయకులు కల్వల పద్మ, రజిత, టీ రామలక్ష్మి, శ్రీజ, అనిత, స్వామి, బుచ్చయ్య ఉన్నారు.

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 8: గోదావరిఖని ఆదనపు జిల్లా న్యాయస్థానంలో మండల న్యా సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినత్సోవ వేడుకల్లో గోదావరిఖని ఆదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టీ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఇక్కడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీశ్, ప్రధానకార్యదర్శి జవ్వాజీ శ్రీనివాస్, ఏజీపీ శాంతన్‌కుమార్, కిషన్‌రావు, సీనియర్,

రామగిరి : డాక్టర్ శరణ్యను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

జూనియర్ న్యాయవాదులు సీహెచ్ శైలజ, పాత అశోక్, సంజయ్ కుమార్, మహిళా ఉద్యోగులు, న్యాయవాదులు ఉన్నారు.

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 8 : గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్టేషన్‌లో పని చేస్తున్న మహిళా ఎస్ఐలు, సిబ్బందిని గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్ శాలువాతో సన్మానించారు. ఇక్కడ సన్మాన గ్రహీతలు ఎస్ఐలు సోనియా, ఓబులమ్మ, కానిస్టేబుల్స్ జ్యోతి, వెంకటలక్ష్మి, ప్రవళిక, రచన, కృష్ణవేణితో పాటు వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, రవీందర్, ఎస్ఐలు రమేశ్, భూమేశ్, సిబ్బంది ఉన్నారు. అలాగే పట్టణంలోని కేడీసీసీ బ్యాంకు గోదావరిఖని శాఖ ఆధ్వర్యంలో బ్యాంకు మేనేజర్ సుద్ధాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులను సన్మానించారు. బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ ఎం శ్రీనివాస్, సుజాత, లాస్య, సిబ్బంది ఎస్ శ్రీనివాస్, రవళి, రమాదేవి, విజయలక్ష్మి, శివకుమార్, మోహన్‌రావు ఉన్నారు.

కోల్‌సిటీ, మార్చి 8 : రామగుండం నగర పాలక సంస్థ పరిధి 12వ డివిజన్‌లో మహిళా సమాఖ్య సంఘాల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తాజా మాజీ కార్పొరేటర్ బొడ్డు రజితారవీందర్ ముఖ్యతిథిగా హాజరై కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో బొల్లరపు సునీత, ఆయేషా, కవిత, రాధ, మారుపాక కవిత, లింగాల సంధ్య, లావణ్య, అనవేణ సంధ్య, మేకల శిరీష, రజియా, అనసూర్య, సరిత, శ్రీలత, లలిత, స్వప్న, రాజేశ్వరి, స్వరూప పాల్గొన్నారు.

కమాన్‌పూర్, మార్చి 8: జూలపల్లి గ్రామంలోని ఆదర్శనగర్‌లో సాన గార్డెన్‌లో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కమాన్‌పూర్ ఎస్ఐ రవళి, కానిస్టేబుళ్లు శ్రీలత, జాహ్నవి, సంగీత, దీపం గ్లోబల్ ఫౌండేషన్ పౌండర్ భాగగ్యలక్ష్మి, గ్రామైఖ్య సంఘాల సభ్యులు సీహెచ్ ప్రేమలత, జ్యోతి, రాజేశ్వరి, స్వప్న, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, రాధ, ఏఎన్ఎం మెటిండా, ఆశ కార్యకర్తలు బీ స్వప్న, ఎస్ రాజేశ్వరి, ఎస్ కల్యాణి, పంచాయతీ సిబ్బంది రాజేశ్వరి, స్వరూప, భూలక్ష్మి, పోచమ్మను శాలువాతో సన్మానించారు. అలాగే గ్రామ పంచాయతీ సిబ్బందిని ఆయా పంచాయతీ కార్యదర్శులు, ఉన్నతాధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సభ్యులు జబ్బార్ ఖాన్, అనవేన లక్ష్మిరాజం పాల్గొన్నారు.

మంథని : మహిళలతో కలిసి కేక్‌కట్ చేస్తున్న మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పుట్ట శైలజ

జ్యోతినగర్, మార్చి 8: ఎన్టీపీసీ విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎన్టీపీసీలోని సాయి సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దూరవిద్య ద్వారా టీచర్లుగా రాణిస్తున్న శ్రీదేవి, అరుణ, అనురాధ, మంజిత, విజయలక్ష్మి, ఇతర మహిళలను సన్మానించారు. ఇక్కడ సంఘం అధ్యక్షుడు ఆకుల రాంకిషన్, మహిళలు కొలిపాక సుజాత, కొలాని కవితరెడ్డి, సంఘం కార్యవర్గ సభ్యులు తిరుమల, సురేందర్, చెప్యాల శ్రీపతి రావు, గోపాల్‌రెడ్డి, పోచయ్య ఉన్నారు.

గోదావరిఖని, మార్చి 8 : సింగరేణి ఆర్‌సీవోఏ క్లబ్‌లో సింగరేణి ఆర్జీ-1 సేవాసమితి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. సింగరేణి సీఎండీ సతీమణి శారదాబలరాం, ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్, సేవా అధ్యక్షురాలు అనితా లలిత్‌కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మహిళలు చేసిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మహిళలకు బహుమతులను అందజేశారు. ఇక్కడ ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ స్వామి, సీఎంవోఐ ప్రెసిడెంట్ బీ మల్లేశం, డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, సీనియర్ పీవో హన్మంతరావు, శ్రావణ్‌కుమార్, సేవా సెక్రటరీ శిరీష, చంద్ర శేఖర్, జాయింట్ సెక్రటరీ బీనాసింగ్, సోనాలి భైద్య, లక్ష్మి, శిరీష, కోర్డినేటర్లు తిరుపతి, రవికుమార్, సేవా శిక్షకులు ఉన్నారు.

**గ్రామపంచాయతీలో..**

అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సామాజిక సేవకులు నిమ్మరాజుల రవి రజిని ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి, స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్, ఇతర మహిళా సంఘాల మహిళా ప్రతినిధులను ఘన సన్మానించారు. ఇక్కడ అరుణ, మంజుల, గంగారపు వనజ, శ్యామకుమారి, రమాదేవి, పద్మ, కల్యాణి, జ్యోతి, రాజమ్మ, బూదమ్మ, గట్టమ్మ ఉన్నారు.

ధర్మారం,మార్చి 8: మండల కేంద్రంలో అలయన్స్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. పేద మహిళలకు అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు సిరిపురం సత్యనారాయణ ఆధ్వర్యంలో చీరెలు పంపిణీ చేసి,

జ్యోతినగర్‌లో..

సన్మానించారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో మహిళా పారిశుధ్య కార్మికులకు చీరెలు అందజేసి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ ఆర్సీ తాళ్లపల్లి సురేందర్ గౌడ్, జోన్ చైర్మన్ ఎలగందుల అశోక్, అధ్యక్షుడు మామిడి శెట్టి శ్రీనివాస్, కార్యదర్శి ఎలిగేటి మహేందర్, కోశాధికారి తోడేటి మురళి గౌడ్, ఉపాధ్యక్షులు బొల్లం మల్లేశం, బైరి చంద్రమౌళి,లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తలమక్కి రవీందర్ శెట్టి, జెడ్‌సీ డాక్టర్ కామని శ్రీనివాస్, జిల్లా కో - ఆర్డినేటర్ సామ ఎల్లారెడ్డి, కార్యదర్శి ముజాహిద్, కోశాధికారి కట్ట రమేశ్, వైస్ ప్రెసిడెంట్ ఇప్ప మల్లేశం, సభ్యులు చింతపండు నర్సింగం, విట్ట రవి, అక్కనపల్లి చంద్రయ్య ప్రసాద్ పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్, మార్చి 8 : మండలంలోని పెద్దబొంకూర్‌లోని మదర్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాల, పెద్దకాల్వలలోని ప్రభుత్వ డిగ్రీకళాశాల తో పాటు మండలంలోని అన్ని పంచాయతీలు, ప్రధాన కార్యాలయాలు, కూడళ్లలో మహిళా దినోత్సం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్స్ డాక్టర్ టీ శ్రీనివాస్, డాక్టర్ కే లక్ష్మీనర్సయ్య, అధ్యాపకులు, సతీష్‌కుమార్, పురుషోత్తం, నారాయణ, మారుతి, షుకూర్,మురళి, తిరుపతి, సునీత, అంజయ్య పాల్గొన్నారు.

సుల్తానాబాద్, మార్చి 8 : సుల్తానాబాద్ కోర్టు ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేశ్ మాట్లాడుతూ, అంతరిక్షంలో ప్రయాణించే స్థాయికి మహిళలు ఎదగడం ఎంతో గర్వకారణమన్నారు. లోక్ అదాలత్‌లో రాజీ మార్గం ద్వారా ఇరు పక్షాలకు న్యాయం జరుగుతుందన్నారు. అనంతరం మహిళా కక్షిదారులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నేరెళ్ల శంకరయ్య, పడాల శ్రీరాములు, జోగుల రమేశ్, ఏజీపీ దూడం అంజనేయులు, పబ్బతి లక్ష్మీకాంతరెడ్డి, అవుల లక్ష్మీరాజం పాల్గొన్నారు.

సుల్తానాబాద్, మార్చి 8 : మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందనీ అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి అన్నారు. స్థానిక అల్ఫోర్స్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వైభవంగా నిర్వహించారు. సందర్భాన్ని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయులకు కబడ్డీ, ఖోఖో, వీల్ చైర్ లాంటి ఆటలను నిర్వహించగా, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లను శాలువాతో సత్కరించారు. అలాగే శ్రీవాణీ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో మహిళా దినోత్సవం నిర్వహించారు. వేర్వుగా జరిగిన కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ సభ్యులు మాటేటి సంజీవ్‌కుమార్, మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్, పిట్టల వెంకటేశ్, పూసాల సాంబమూర్తి, ఎనుగు నరేందర్‌రెడ్డి, అడేపు సదానందం, తూర్పాటి భాస్కర్‌కృష్ణ, రేకులపల్లి శాశంక, బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్, రేషవేణి మహేశ్, పూసాల రాజశేఖర్ ఉన్నారు.

పెద్దపల్లి టౌన్, మార్చి 8: మున్సిపాలిటీ కార్యాలయంలో కార్మికులను శాలువతో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అవినాష్ సన్మానించారు. 22వ, వార్డులో మాజీ కౌన్సిలర్ ఉప్పు స్వరూప-రాజు దంపతులు అయ్యప్ప ఆలయ సమీపంలో మహిళా స్వశక్తి గ్రూపులో పనిచేస్తున్న ఆర్పీ వనజతో పాటు గ్రూప్ సభ్యులను శాలువాతో సన్మానించారు. ప్రభుత్వ స్లీడర్ రాజు, ఓదెలు, నర్సింగం, కల్యాణ్, రామచంద్రం, సుధాకర్, ప్రభాకర్‌పాల్గొన్నారు.

ఓదెల, మార్చి 8: కొలనూర్‌లో అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకుడు మాటూరి రత్నం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద వేడుకలను జరిపారు. కేక్ కట్ చేశారు. మహిళా సంఘాల సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్, మార్చి 8: మల్యాలలో పంచాయతీ కార్యదర్శి రమాదేవితో పాటు మహిళా ఉద్యోగులను, కాల్వశ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ నీలిమ, కానిస్టేబుల్ రజిని, పారిశుధ్య కార్మికులను శాలువాతో సత్కరించారు. మాజీ జడ్పీటీసీ లంక సదయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి,మార్చి8: బసంత్‌నగర్ పోలీస్టేషన్‌లో మహిళాదినోత్సవం సందర్భంగా ఎస్ఐ స్వామి మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించారు. బసంతనగర్ పంచాయతీ వద్ద స్వశక్తిసంఘాల మహిలు కేక్‌కట్‌చేశారు. అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలను సన్మానించారు. పాలకుర్తి తహసీల్దార్ జ్యోతి, ఇతర మండల మహిళా సిబ్బందిని, పంచాయతీ కార్యదర్శులను అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★AVR ఇన్‌స్టెంట్ గులాబ్ జామున్ మిక్స్ మరియు సేమియా పాయసం మిక్స్ (2+1) డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు స్త్రీ & పు. సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Ph: 9618154354.
NT-329867
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

గోదావరిఖని : నృత్యం చేస్తున్న మహిళలు

పెద్దపల్లి టౌన్ : మహిళను సన్మానిస్తున్న మాజీ కౌన్సిలర్ స్వరూపారాజు

కమాన్‌పూర్: ఎస్ఐ రవళిని సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి

సుల్తానాబాద్: అల్ఫోర్స్ కళాశాలలో కబడ్డీ ఆడుతున్న మహిళా ఉపాధ్యాయులు

## 5,175 కేసులు పరిష్కారం

**ఇన్‌చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ రావు**

న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి స్వప్నరాణి

పెద్దపల్లి, మార్చి 8 : పెద్దపెల్లి జిల్లాలోని అన్ని కోర్టుల్లో శనివారం లోక్ అదాలత్ నిర్వహించి 5,175 కేసులను పరిష్కరించామని ఇన్‌చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టీ శ్రీనివాస్ రావు తెలిపారు. గోదావరిఖని ఏడీజే కోర్టులో 15 మోటర్ వాహనాలకు సంబంధించిన కేసులను, పెద్దపల్లి జిల్లా కోర్టుకు సంబంధించిన 2 మోటర్ వాహన కేసులను కూడా పరిష్కరించి, బాధితులకు రూ. 1,02,30,000 పరిహారంగా చెల్లించాలని సూచినట్లు పేర్కొన్నారు. గోదావరిఖనిలోని అన్ని కోర్టుల్లో 1000 కేసులు, మంథనిలో 604 కేసులు, సుల్తానాబాద్ కోర్టులో 573 కేసులను, నందిమేడారం కోర్టులో 126 కేసులను, పెద్దపల్లిలో 756 కేసులను పరిష్కరించారని వివరించారు. ఇందులో చెక్ బౌన్స్ ద్వారా బాధితులకు రూ. 12, 54,000, ప్రామిసరీ నోటు కేసులో రూ. 50,13,335 బాధితులకు పరిహారం చెల్లించాలని సూచించినట్లు పేర్కొన్నారు.

**పెద్దపల్లి సినియర్ సివిల్ జడ్జి కోర్టులో..**

పెద్దపల్లిలోని సినియర్ సివిల్ జడ్జి కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించి 756 కేసులను పరిష్కరించారని, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి కే స్వప్న రాణి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కోర్టు ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. అలాగే మహిళా న్యాయమూర్తులు, న్యాయవాదులను సన్మానించారు. సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసులు, జూనియర్ సివిల్ జడ్జి మంజుల, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ముగిసిన శిక్షణ తరగతులు

యైటింక్లయిన్ కాలనీ, మార్చి 8: స్థానిక నిమ్‌లో మైనింగ్ విభాగంలో ఫస్ట్ క్లాస్ ఉత్తీర్ణత సాధించిన వంద మంది అభ్యర్థులకు నిర్వహించిన శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. హెచ్ఆర్‌డీ కార్పొరేట్ జీఎం హబీబ్ హుస్సేన్, ఆర్జీ-2 జీఎం వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓసీపీ-3 పీఓ మధుసూదన్, నిమ్ డీజీఎం హుస్సేన్, డీజీఎం విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లు మంజూరు

పెద్దపల్లి, మార్చి8: నిర్ణీత కాలవ్యవధిలో వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లను మంజూరు చేస్తున్నామని, విద్యుత్ శాఖ పెద్దపల్లి ఎస్ఈ కంకటి మాధవరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్కిల్ పరిధి లో 2024 వరకు 72,800 వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లు ఉన్నాయని తెలిపారు. 2025 ఫిబ్రవరి వరకు 1048 సర్వీసులను మంజూరు చేశామని మొత్తం గా 73,800 సర్వీసులు ఉన్నాయని వివరించారు. సర్వీస్ మంజూరును ఆన్‌లైన్ చేశామన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

కమాన్‌పూర్, మార్చి 8: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలు కుటుంబాలకు సుందరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం బియ్యంతో పాటు ఆర్థిక సాయం పౌండర్ బోనాల వెంకటస్వామి అందజేశారు. కమాన్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని దాసరిపల్లెకు చెందిన బోగె శేఖర్ ఇటీవల మృతి చెందగా, సదరు బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. నాగారం గ్రామ పంచాయతికి చెందిన పొనగంటి రాజమ్మ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి రూ.2 వేలు ఆర్థిక స